eenadu.net-heart & soul of andhra - Bureau of Workers Compensation
File Edit View Favorites Tools Help
Back Search Favorites
Address http://www.eenadu.net/archives/archive-27-4-2008/story.asp?qry1=31&reccount=32

Reach
4.1 Million Unique
Telugu Readers

# ఈనాడు

THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Book Eenadu
Pellipandiri Ads
Click Here



## ఓహియోలో ఉగాది

ఈనాడు-ఇంటర్నెట్ డెస్క్






- ఈనాడు ఎక్స్‌క్లూజివ్స్
- సండే స్పెషల్
- క్లాసిఫైడ్స్
- పెళ్లిపందిరి
- విపుల
- అన్నదాత
- తెలుగు క్యాలెండర్
- ఈటీవీ ప్రోగ్రాం గైడ్



ఓహియోలోని గహాన మిడిల్ స్కూల్ ఆఫ్ కొలంబస్‌లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఓహియో సారథ్యంలో సర్వధారి ఉగాదిని ప్రవాసాంధ్రులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అందంగా అలకరించిన సభాప్రాంగణంలో మానస వంగూరి గణనాథుని ప్రార్థనతో వేడుకలకు అంకురార్పణ జరిగింది. మొదట చిన్నారులు ఫ్యాన్సీ డ్రస్‌లు వేసుకొని ఇచ్చిన ప్రదర్శన చూపరులను కట్టిపడేసింది. కృష్ణుని పాత్ర ధారణతో వచ్చిన చిన్నారికి ప్రథమ బహుమతి లభించింది. యముని పాత్ర ధారికి ద్వితీయ బహుమతి, శకుంతల వేష ధారికి తృతీయ బహుమతులు లభించాయి. మాధవి సుధీర్ రూపకల్పన చేసిన 'స్వాగతం కృష్ణ' ప్రదర్శితమైంది.

శారద ధనాళపాళ సారథ్యంలో ప్రదర్శితమైన 'భారత వేదముగా' నాట్యానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. సిద్ధార్థ, కృష్ణ భరద్వాజ్, రితిక బొజ్జ, పూజ చంద్ర, సారా యామిని, కటలినో ప్రటో... తదితరులు ఇచ్చిన ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి.

2008వ సంవత్సరానికి ఎన్నికయిన నూతన కార్యవర్గాన్ని సంఘం అధ్యక్షుడు ప్రకాశ్ సభికులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఓహియో ఉపాధ్యక్షుడు సునీల్ వైదాల, శ్రీలత రేపూరు (సాంస్కృతిక విభాగం), ఉదయ గుంటుబోయిన (కోశాధికారి), కార్యదర్శి సాయిబాబా కొరడ, సాంస్కృతిక సలహాదారు జ్యోతి మలెంపాటి, సాంస్కృతిక సమన్వయకర్త మూర్తి మెట్ల, సంయుక్త కార్యదర్శి ప్రసాద్ గట్టుపల్లి... తదితరులు పాల్గొన్నారు.

- ప్రకాశం
- రంగారెడ్డి
- శ్రీకాకుళం
- విజయనగరం
- విజయవాడ
- విశాఖపట్నం
- వరంగల్
- పశ్చిమగోదావరి

OTHER STATES

- ఢిల్లీ
- కర్ణాటక
- మహారాష్ట్ర
- ఒరిస్సా
- తమిళనాడు

STORIES

- అయినవారి కోసమే!
- మార్కెట్ కంటే ఎక్కువే ఇచ్చాం
- నా మొగుడిని చంపి నావని చెప్తావా
- అండగా నిలబడతాం
- 'దాల్మియా' భూసేకరణపై హైకోర్టుకు కడప వాసులు
- పీఎస్ఎల్వీ-సీ9 ప్రయోగం రేపే
- ఆరు చేపల కథ
- వెంకటాపురంలో ఉద్రి

OPINION POLL

భజ్జీపై శాశ్వత నిషేధం విధించాలా? కొన్ని మ్యాచ్‌లైతే చాలా?

○ శాశ్వతం

○ కొన్ని మ్యాచ్‌లు చాలు

vote Results